# పిడువనె కొంగు

తయ్యక్కడతాజనుతా
ఓ చిన్నదానా పిడువనె కొంగు
మరొదలనె కొంగు
చారెడేసి కళ్ళదాన
సంపెంగీ ముక్కుదాన
పసిమీవన్నెల దాన
పసిడీ బుగ్గలదాన
తెల్లాని పలువరసదాన
తేనెతేట లొలుకుదాన
హంసానడకల దాన
అందమయిన నడుముదాన
ఓ చిన్నదాన పిడువనె కొంగు
సన్నా సన్నానిదాన
సన్నాని కురులదాన
సన్నాని కురుల మీద
జాజిగుత్తు సోకే
ఓ చిన్నదానా పిడువనె కొంగు
బందరు చిన్నదాన
బాజా బందూల దాన
బాజా బందూల మీద



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మోజేల లేదే
ఓ చిన్నదానా విడువనె కొంగు
గుంటూరు చిన్నదాన
గుండ్రాని కళ్ళదాన
గుండ్రాని కళ్ళ మీద
మోజేలలేదే
ఓ చిన్నదానా విడువనె కొంగు
నల్లా నల్లానిదాన
నాతీనడకల దాన
నాతీనడకల మీద
మోజేలలేదే
ఓ చిన్నదానా విడువనె కొంగు

Keywords: viDuvanE, kongu pATa, jAnapada sAhityam, jAnapada pATalu



PDF created with pdfFactory trial version www.pdffactory.com